విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

నేలటూరు లో ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-ముత్తుకూరు: మనలోని నేలటూరు పంచాయతీలో సోమవారం అధికారులు ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించారు. థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ప్రభావిత గ్రామమైన నేలటూరును సురక్షిత ప్రాంతానికి తరలిం చాలంటూ గ్రామస్తులు గతంలో నాయకులను అధికారులను కోరగా వారిని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకై ఇంటింటి సమగ్ర నివేదికను తయారు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశించడంతో అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. కోవూరు, ఇందుకూరుపేట, పొదలకూరు, తోటపల్లి గూడూరు, మనుబోలు, వెంకటాచలం మండలాల్లోని తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి సర్వే

నిర్వహించారు. అలాగే సర్వే చేసిన ఇంటికి ఒక యూనిట్ నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక తహశీల్దార్ మనోహర్ బాబు మాట్లాడుతూ ఇంటి పరిస్థితి ఏ విధంగా ఉంది, ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నారు, అలాగే వారు ఏమి చేస్తున్నారు? అనే విషయాలను సైతం పూర్తిస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని పూర్తి చేసిన సర్వే ను జిల్లా కలెక్టరుకు నివేదిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వోలు పాల్గొన్నారు.

కౌలురైతు పొలాలను పరిశీలించిన తహశీల్దారు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం పాత బిట్రగుంటలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు పరుసు రమణయ్య వ్యవసాయ పొలాలను సోమవారం బోగోలు తహశీల్దారు ఆనాటి లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరపమన్న కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనానాయక్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టామన్నారు. రమణయ్య 5 ఎకరాల 42 సెంట్లు భూమిని సాగుచేశారని అందులో మూడుఎకరాల 50సెంట్లు పంటకోసి ధాన్యం అమ్ముకున్నారని ఒకఎకరా 92సెంట్లు మాత్రమే వరి కోతకోయవలసిన పొలం ఉందని వ్యవసాయ అధికారి నివేదిక సమర్పించారని ఇంకా సమగ్ర విచారణ అనంతరం ఉన్నతాధికారు లకుపూర్తి స్తాయిలోని వేదిక సమర్పిస్తామని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి గ్రామ రెవెన్యూ అధికారి తదితరులు ఉన్నారు.

రెండో పంటకు నీరు: మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈ ఏడాది రెండో పంటకు సాగునీరు ఇవ్వనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. వల్లూరు పంచాయతీ పచ్చికాయల మిట్ట గ్రామానికి కోటి 17 లక్షల రూపాయలతో వేసిన తారు, సిమెంటు రోడ్లను సోమవారం ఆయన ప్రారంభించారు. స్మశాన స్థల అభివృద్ధి పనులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగా పడ్డాయని ప్రాజెక్టుల్లో సాగునీరు పుష్కలంగా ఉండడంతో రైతులకు సాగునీరు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలకు అందించడం జరిగింద న్నారు. పంటలు కూడా ఎగరకు నాలుగు నుండి ఐదు పుట్ల ధాన్యం వరకు పండిందన్నారు. సాగునీరు పుష్కలంగా ఉన్నం దున రెండవ పంటకు కూడా సాగునీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. స్మశాన స్థలం పై ప్రతిపక్ష పార్టీలు కోర్టుకు వెళ్లిన, ప్రభుత్వ భూమిపై కోర్టుకు వెళ్లడం విచారకరమని వెంటనే అధికారులతో సంప్రదించి ఆ భూమి చట్టపకారం ప్రభుత్వాన్ని అయినప్పుడు పేదలకే చెందాలని ఉద్దేశంతో స్మశాన స్థలంపై ఉన్న వివాదాన్ని తొలగించి దానిని అభివృద్ధి

చేస్తామన్నారు. ప్రస్తు తం ధాన్యం ధర 18 వేల నుండి 20వేల రూపాయ లు వరకు ఉందని దాం తో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి చేయడం తన బాధ్యత అని అందువల్లే ఎక్కడకు వెళ్లిన స్థానికులు గ్రామాభివృద్ధి కోసం అడిగిన పనులను తాను గుర్తుంచు కొని ఖచ్చితంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనం తరం పోలం రాజుగుంట పంచాయతీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గన్నవరపు సుగుణ, మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, రాష్ట్ర వ న్నికల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్, నాయకులు దువ్వూరు సుబ్బరామి రెడ్డి, దువ్వూరు కోదండరామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చెంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, సుధీర్ ,సర్పంచులు దువ్వూరు హారికా రెడ్డి, అన్నా బత్తిన కృష్ణవేణి, దయాకర్ రెడ్డి, ప్రతాప్, విజయకుమార్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పట్టణాలకు వర్తింపజేయాలి

విశాలాంధ్ర - కావలి: ఉపాధి హామీ పనులను పట్టణాలకు కూడా వర్తింపచేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా కావలి ఆర్డీవో వి.కె. శీనా నాయక్ ను కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడు తూ గ్రామీణ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపడేందుకు 2005 లో అప్పటి కేంద్ర ప్రభుత్వంపై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెచ్చి ఉపాధి హామీ చట్టాన్ని వంద రోజుల పని దినాలుగా అమలు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ చట్టంలో ఖచ్చితం గా పని దినాలు అమలు కావడం లేదని, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని నీరు కార్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టానికి తగిన బడ్జెట్ కేటాయించకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ప్రతి ఉపాధి కార్మికుడికి రూ.250 ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అది అమలు కావడం లేదని, గ్రామీణ పేదరికం ఇంకా ఎక్కువైందని తెలిపారు. ఈ ఉపాధి పని

దినాలను 200 రోజులకి పెంచాలని, రూ. 600 ఇవ్వాల న్నారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలో కొన్ని గ్రామా లను విలీనం చేయడంతో పేదరికం ఎక్కువై పనులు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ చట్టంలో మార్పు లు చేసి పట్టణ ప్రాంతాలలో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు జి. మధుసూదనరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి వై. కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు ఆలోచనను విరమించుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-కందుకూరు: స్థానిక సిపిఐ ఆఫీస్ కోట రెడ్డి భవన్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టు గావిభజన చట్టంలో పొందు పరచింది.ప్రాజెక్ట్ ఎత్తు 150 అడుగుల ఎత్తు ను 135 అడుగులు కు తగ్గించి 196 టీయంసీ నీటి నిల్వలుసామర్థ్యం నుండి 92టీయంసీ తగించాలని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రకటించింది.అదే జరిగితే విద్యుత్ ఉత్పత్తి కి అవరోధం ఏర్పడటమే గాక నీటి నిలువలు సామర్థ్యం తగ్గిపోయి ప్రకాశం,రాయలు సీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని.కావున పోలవరం జాతీయ ప్రాజెక్టుగా రూపొందించి న ఎత్తు,నీటి నిల్వలు సామర్థ్యం యథాతథంగా ఉంచాలనిడిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించటాన్ని వ్యతిరేకిస్తూ

రాష్ట్రానికి ఇత అన్యాయం చేస్తుంటే రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అడ్డుపడక పోవడంపై సిపిఐ తీవ్ర అభ్యంతరం తెలియజేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని సిపిఐ హెచ్చరిస్తున్నది. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు ఎంలక్ష్మీనారాయణ, యువజన సంఘం నాయకులు దుర్గాప్రసాద్, వెంకట్రావు, మాధవ పాల్గొన్నారు.

250వ రోజుకు పవనన్న అన్నంబండి

విశాలాంధ్ర - కావలి: డొక్కా సీతమ్మ స్ఫూర్తితో, పవన్ కళ్యాణ్ ఆశయంతో జనసేన నాయకుడు సిద్దు ప్రారంభించిన పవనన్న అన్నం బండి ద్వారా పేదలకు ఉచితంగా భోజనం అందించే కార్యక్రమం సోమవారం 250వ రోజుకు చేరుకుంది. కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ప్రతి రోజూ వందమందికి పైగా పేదలకు సిద్దు భోజనం అందిస్తున్నాడు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి ఎంతోమంది పేదలు వైద్యం కోసం కావలి ఏరియా హాస్పిటల్ వద్దకు వస్తారని, వీళ్లంతా ఆకలితో కడుపు మాడ్చుకుని ఇంటికి వెళ్లడం తాను గమనించానని, వీళ్లందరి కడుపు నింపడమే లక్ష్యంగా తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా భోజనం అందించే వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించి పేద ప్రజల ఆకలి తీరుస్తానని తెలిపారు. మెగా పవర్ స్టార్ సినీ నటుడు రాంచరణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి, సురేంద్ర నాయుడు, మనోజ్, కిషోర్, తోట సాయి, వాహిద్, చంటి, మోహిద్, జోషి, బ్రహ్మయ్య, కార్తీక్, మనోహర్, కమల్, రాజేష్, పాల్గొన్నారు.

గడప గడపకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర - కావలి: స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. సోమవారం కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితీ చిన్న నట్టు గ్రామంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం 92వ రోజు నిర్వహించారు. ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి తెలిపారు.

పిల్లలకు సంస్కృతి , సంప్రదాయాలను నేర్పించాలి

విశాలాంధ్ర-కందుకూరు: టి.ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సహస్రాధిక గ్రంథకర్త , పండితులు ,ఒంగోలులోని సిఎస్ఆర్ శర్మ కళాశాల విశ్రాంత ఆంధ్రాచార్యులుగా పనిచేసిన డాక్టర్ ఆకొండి విశ్వనాథం మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి విలువలను పెంపొందించుకుంటూ, శుచి శు భ్రతల్ని పాటిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాలతో ప్రతి ఒక్కరూ జీవన నైపుణ్యాలను సాధించాలని ఉద్బోధించారు. పెద్దలను, మన సంస్కృతి సంప్రదా యాలను గౌరవించాల్సిన ఆవశ్యక తను గూర్చి తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గారైన డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు అధ్యక్షత వహిం చారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగాధి పతి డాక్టర్ కె. సుజాత, తెలుగు అధ్యాపకులు షేక్ షానాజ్ బేగం నిర్వ హిం చారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పా ల్గొన్నారు.

అచ్చెన్నను హత్య చేసిన వారిని ఖటినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కావలి: వైఎస్సార్ కడప జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి అచ్చెన్నను అత్యంత దారుణంగా హత్య చేసిన వారిని ఖటినంగా శిక్షించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం ఆర్డీవో వి.కే.శీనా నాయక్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మల్లి మాట్లాడుతూ ముగ్గురు సహోద్యోగులు ఉద్యోగం సరిగా చేయనందున వారిని గవర్నమెంటుకు సరెండర్ చేశారనే కకక్షతోటి అచ్చెన్న ను హత్య చేయడం దారుణమన్నారు.

అద్దాలు ధ్వంసం చేసిన కారు పరిశీలన

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలం నూకనపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సుభాన్,బాదుల్లా కారు ను వారి ఇంటి వద్ద పార్క్ చేసి ఉండగా అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలను ధ్వంసం చేశారు. చేజర్ల మండలం నాగులవెల్లటూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వేలూరు కేశవ చౌదరి విషయం తెలుసుకుని నూకనపల్లి గ్రామానికి వచ్చి ధ్వంసం చేసిన కారును పరిశీలించి జరిగిన సంఘటన పరిస్థితిపై అడిగి తెలుసు కున్నారు. ఆర్థికంగా ఆదుకుంటానని ఈ సందర్భంగా టిడిపి నాయకు లు సుభాన్, బాదుల్లాకి భరోసా ఇచ్చారు.

విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : నియోజక వర్గంలోని బోగో లు మండలం విశ్వనా థ్ రావు పేట పంచాయతీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠ శాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని యన్నాబత్తిన భావన జాతీ య స్థాయి సైన్స్ పోటీలకు ఎంపికై న సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి పట్టణంలోని తన నివాసంలో సోమవారం భావన ను సన్మా నించారు. తన సైన్సు ప్రాజెక్టు ను భావన ఎమ్మెల్యే కు వివరించింది. ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి సైన్స్ పోటీలలో విజయం సాధించి మంచి పేరు తీసుకు రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల కన్వీనర్ మాద్దిబోయిన వీర రఘు, జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నివాసాల మధ్య మందు షాపును తొలగించండి

- ఎమ్మెల్యే కు ముస్లింల వినతి

విశాలాంధ్ర - కావలి: నియోజ కవర్గంలోని బోగో లు పంచా యతీ కి సంబం ధించిన ముస్లిం సోదరులు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని సోమవారం ఆయన స్వగృహంలో కలిశారు. వారి నివాస గృహాలకు సమీపంలో వున్న బ్రాంది షాపును వేరే ప్రాంతానికి మార్చవలసినదిగా వారు ఎమ్మెల్యే ని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లా డారు. వేరే ప్రాంతానికి బ్రాందీ షాపును మరో ప్రాంతానికి మారు స్తామని వారికి హామీ ఇచ్చారు. వెంటనే స్పందించి వారి సమస్యకు పరిష్కారం చూపినందుకు వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజనులకు 100 భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి: పట్టణ ప్రముఖ న్యాయవాది పి వి శివప్రసాద్ రెడ్డి తల్లి దివంగత పుల్లా కనక రత్నమ్మ రెండోవ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కావలి పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో, పట్టణంలోని బాలక్రిష్ణారెడ్డి నగర్ లోని గిరిజనులకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, సంస్థ శాశ్వత దాత యమ్ అజిత్ బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజిత్ బాబు మాట్లాడుతూ న్యాయవాది శివప్రసాద్ రెడ్డి వారి తల్లి పుల్లా కనక రత్నమ్మ జ్ఞాపకార్థంగా పేదలకు ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దాత శివ ప్రసాద్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. వారి అమ్మ ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

గర్భిణీ, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-కందుకూరు: గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు అందరూ తప్పని సరిగా మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకో వాలని అంగన్వాడీ సూపర్వైజరు ప్రభావతి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 20 తేదీ నుంచి పోషణ్ పక్వాడ పేరుతో జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా సోమవారం కందుకూరు మండలం మాచవరం లోని అంగన్వాడి సెంటర్ 2లో ఉత్సాహభరితంగా కార్యక్రమం నిర్వహించారు. పోషక విలువలు గల ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు తదితర వాటితో ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడ లోగో అందరినీ విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా పోషణ్ పక్వాడ గురించి అవగాహన కల్పించారు. పాలు, గుడ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు అధికంగా తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఒకటో సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి: పోషణ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమంలో బాగంగా సోమవారం కచ్చేరి మిట్ట 1, 2, బుడంగుంట గేటు సెక్టార్లోని కావలి అర్బన్-2 పరిధిలోని అంగన్ వాడీ కేంద్రములో ఎసిడిపిఓ, సూపర్ వైజర్, వార్డు మెంబర్స్ ఆధ్వర్యంలో పోషకాహారం పై, బాలల వివాహాలు వలన కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా చిన్న వయస్సులో వివాహాలు జరుగుట ద్వారా వారు గర్భం ధరించటం వలన కలిగే నష్టాలు వారికి తెలియచేశారు. చిరుధాన్యాల గురించి వివరించారు. అందుబాటులో ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని, అంగన్ వాడి కేంద్రము నందు ఇచ్చే వైఎస్సార్ సంపూర్ణ పోషకాహారం అయిన బాలసంజీవిని, బాలామృతం, గుడ్లు, పాలు తప్పక గర్భిణీ, బాలింతలు, పిల్లలు తీసుకోవాలని తెలిపారు.

నేడు ఎమ్మెల్యే ప్రసన్న రామతీర్థం పర్యటన

విశాలాంధ్ర- విడవలూరు: మండలంలో మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గడప గడప మన ప్రభుత్వం లో భాగంగా రామతీర్థం పంచాయతీ లో మంగళవారం ఉదయం 7గంటలకు మొదలు అవుతోందని కోవూరు నియోజకవర్గం యువత కమిటీ సభ్యులు ఆవుల వాసు అన్నారు. ఈ కార్యక్రమం కు స్థానిక ప్రజా ప్రతి నిధులు, గృహ సారధులు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొనాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకంను ఎమ్మెల్యే వివరించ నున్నట్లు తెలిపారు. అంజనేయ పురం గౌరీ పురం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన ఉందన్నారు.

ఎంపీడీవో గా శేషుబాబు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర- లింగసముద్రం: మండల నూతన ఎంపీడీవో గా శేషుబాబు సోమవా రం బాధ్యతలు స్వీకరించారు. ఓలేటివారి పాలెం మండల పరిషత్ కార్యాలయంలో సూపరెంట్ గా పనిచేస్తూ సాధారణ బదిలీలో ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలు కనుగొని గ్రామాల్లో పారిశుద్ధ్యం అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు. ఎక్కడ అవినీతి జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటారని స్పష్టంగా పేర్కొన్నారు.

పెనుశిలలక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని పెంచలకోన క్షే త్రము నందు స్వయంభువు గా వెలసి ఉన్న పెనుశిలలక్ష్మీ నృ సింహ స్వామి వారి ఆలయంలో 86 రోజులకు స్వామి వారి ఆలయంలో వున్న హుండీలు లెక్కింపు ద్వారా 1,02,32, 38000 రూపాయలు, మిక్స్ బంగారు ఆభరణాలు 000.360. 000 గ్రాములు, మిక్స్ వెండి ఆభరణాలు కేజీ 004.800.000.గ్రాములు, విదేశీ కరెన్సీ యూ ఎస్ఏ డాలర్స్- 89, కువైట్ దినార్లు- 52 ,బహారిన్ దినా ర్-1, మలేషియన్ రింగిట్స్-11, ఇంగ్లాండ్ పౌండ్లు-25 వచ్చాయి. శ్రీవారి నిత్యాన్నదాన హుండీ ద్వారా రూ.3,85,908 ఆదా యం వచ్చింది. హుండీ లెక్కిం పునకు ఆలయ ధర్మకర్త మం డలి సభ్యులు,ప్రధాన అర్చకు లు, పెంచలకోన ఔట్ పోస్ట్ పోలీ స్ వారు, గొనుపల్లి వి.ఆర్. ఓ, జిల్లా ఎస్ బి ఐ బ్యాంక్ రిటైర్డ్ అసోసియేషన్ నెల్లూరు వారు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మరియు బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం పోరెడ్డి శ్రీనివాస రెడ్డి నెల్లూరు జిల్లా ఎండోమెంట్స్ అధికారి హాజరైనారు. హుండీ ల ద్వారా వచ్చిన మొత్తమును ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పెంచలకోన బ్రాంచ్ నకు జమ చేశామని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ , కార్యనిర్వహణ అధికారి కె.జ నార్ధనరెడ్డి తెలిపారు.

దేవాలయ భూములను పరిరక్షించాలని కలెక్టర్ కు వినతి

విశాలాంధ్ర-నెల్లూరుసిటీ: ఆక్రమణలకు గురవుతున్న దేవాలయ భూములను పరిరక్షించాలని బిజెపి నేత మిడతల రమేష్ కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కెవిఎన్. చక్రధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ బలవంతపు పరమత ప్రచారాలను అరికట్టాలన్నారు. ఇందుకూరుపేట మండలం డేవిడ్ పేటలో దేవదాయ, ధర్మదాయ శాఖ భూములలో చర్చి నిర్మాణం చేపట్టేందుకు పాస్టర్లు ఆ స్థలంలో నిలబడి ప్రార్థనలు చేశారని తెలిపారు. ఆ భూమి హిందూ ధర్మానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొడవలూరు మండలం మానెగుంట పాడులో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం వద్ద నిన్నటి రోజున పాస్టర్లు బలవంతపు ప్రార్థనలు చేస్తుంటే స్థానిక ప్రజానీకం వారిపై తిరగబడడం జరిగిందని తెలిపారు. ఆయా ప్రాంతాలలో హిందూ మత స్వేచ్ఛను అధికారులు కాపాడాలని కోరారు. కోట రఘురామయ్య, పైడిమాని ఆదినారాయణ. ఏ వి ఆర్ మోహన్ రావు, మాడభూషి కేశవ, నగేష్, పెంచల్ రెడ్డి తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి : టిడిపి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: అకాల వర్షాలకు తీవ్ర నష్టం వాటిల్లిన రైతాంగాన్ని ఆదుకోవాలని టిడిపి రైతు సంఘం విభాగం నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ చక్రధర్ బాబుకు ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు చంచలబాబు యాదవ్ మాట్లాడుతూ కురిసిన అకాల వర్షానికి రైతాంగం తీవ్ర స్థాయిలో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని ప్రభుత్వం రైతుల వద్ద నేరుగా గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని కోరారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 50 శాతం వరి కోతలు పూర్తయ్యాయన్నారు. కురిసిన వర్షం కారణంగా ధాన్యం తడిసి ముద్ద అయిందన్నారు. రైతులను అప్పుల ఊబిలోంచి గట్టెక్కించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పంట రుణాలను రైతులకు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయానికి శంకుస్థాపన

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోట పాలిటెక్నిక్ కాలేజ్ వద్ద, జాతీయ రహదారి పక్కన 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 కోట్లతో నూతనంగా నిర్మించనున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రవాణా శాఖ కార్యాలయానికి శాశ్వత భవనం లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఉన్నతాధికారులకు తెలియజేసిన వెంటనే స్థలం ఇవ్వడం జరిగిందని తెలిపారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి, కార్యాలయాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుందర రావు, ఎఎంసి చైర్మన్ ప్రసాద్ యాదవ్, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, తిరివీధి ప్రసాద్, వేముల చెన్న కేశవులు నాయుడు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు , పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: కందుకూరు లోని బాలికల పాఠశాలలో చదు వుతున్న విద్యార్థులకు త్వర లో జరగబోవు 10వ తరగతి పరీక్షలు సందర్భం గా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పాఠ శాల ఉపాధ్యాయులు కలిసి పోలినేనిపాలెం10వ వార్డు స్వతంత్ర సభ్యులు ఎండ్లూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో పాఠశాల లో చదువుతున్న 10వ తరగతి, 204 మంది విద్యార్థి నిలకు (ప్యాడ్లు) అట్టలు, పెన్నులు అంద జేశారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యా యు లు మాట్లా డుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం తోటి లక్ష్యసాధన కోసం ప్రయత్నం చేసుకున్నప్పుడే మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశయం నెరవేరుతుందని, ఆ దిశగా ప్రతి విద్యార్థి ప్రయత్నం చేయాలని అన్నా రు. తమ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు హాజరు కావా లని, మీ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చా లన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండ్లూరి ఆంజనేయు లును అభినందించారు ఈ కార్యక్రమంలో ఎండ్లూరి వీరాంజ నేయులు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పా ల్గొన్నారు.

గడువులోపు 'స్పందన' పరిష్కారం అందించండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరే షన్: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పంద న వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కా రంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, నిర్దేశించిన గడువులోపు సమస్యలకు శాశ్వత పరి ష్కారం అందిం చాలని కమిషనర్ హరిత అధికారులకు సూచిం చారు. కార్యా ల యంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదు దారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతీ విభాగం ఉన్నతాధికారి తమకు సంభందించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడువులోపు సమస్య లు పరిష్కారం కావాలని స్పష్టం చేసారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా 13 సమస్యలు, స్పందన వేదికలో 28 విజ్ఞప్తులను అందు కున్నా మని, గడువులోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపా రు. స్పందన వేదికలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, పట్టణ ప్రణాళికా విభాగం అధికారి దశయ్య, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అశోక్ రెడ్డి మాతృమూర్తి కి ఘన నివాళి

విశాలాంధ్ర- నెల్లూరు: కోవూరు మండలం పోతి రెడ్డి పాలెం టీడీపీ నాయకులు, తిరు మూరు అశోక్ రెడ్డి మాతృమూర్తి, కోటేశ్వరమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె పార్థివ దేహానికి సిపిఎం నాయకులు, లాయర్ జక్కా శేషమ్మ, గండవరపు శ్రీనివాసులు గండవరపు శేషయ్య, బుజ్జయ్య ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ఎంపీటీసీ నాగరాజు, మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్, కొల్లా అదిశేషా రెడ్డి, వాహిద్, మాజీ కో ఆప్షన్ జహంగీర్ ఉన్నారు.

చంద్రబాబు తో జిల్లా నేతల భేటీ

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనితీరు భేష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'జిల్లా లో జరుగుతున్న పరిణా మాలపై ఆందోళన, అనుమానాలు అవసరం లేదు...పాత కొత్త వారిని సమన్వయం చేస్తాం..రూరల్ తో పాటు జిల్లా వ్యాప్తంగా పర్యటించి పార్టీని బలోపేతం చేయండి..' అని చంద్రబాబు సూచించారు. చంద్రబాబు తో జిల్లా నేతల భేటీ అయ్యారు. గంటకి పైగా సాగిన చర్చలు సాగాయి. మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజక వర్గం ఇంఛార్జి అబ్దుల్ అజీజ్, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ జలీల్ సోమవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో హైదరాబాద్ లో వారి నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. సుమారు గంటకి పైగా వారి మధ్య చర్చలు సాగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రూరల్ నియోజకవర్గంలో జరిగిన చేరికలపై చర్చించారు. జరుగుతున్న పరిణామాలపై ఆందోళన అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. పాత కొత్త వారిని సమన్వయం చేసుకునే విధంగా కార్య చరణ రూపొందిస్తామని తెలిపారు. పార్టీలో కష్టపడిన నాయ కులకు కార్యకర్తలకు ఎటువంటి భయం అవసరం లేదని తెలిపారు. నెల్లూరు రూరల్ తో పాటు జిల్లా వ్యాప్తంగా పర్యటించి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

కోందడరామస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - కందుకూరు: మండలంలోని కోవూరు గ్రామం ఎస్టి కాలనీలో శ్రీ వాణి ట్రస్ట్ తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అనంతరం కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో చుంచు వెంకటరావు, కోటిరెడ్డి,హరిబాబు, రమణయ్య,శ్రీను, బ్రహ్మారెడ్డి, మాలకొండ రెడ్డి,వెంకటేశ్వర్లు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రాపూరు ఎంపిపి చెన్ను బాలకృష్ణ రెడ్డి మృతి తీరని లోటు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రముఖులు 40 సంవత్సరాలు ఆనం సహచరులుగా, ఎఎంసి మాజీ చైర్మన్ గా, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ గా, గోనుపల్లి ఐటిడిపి సభ్యులు రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గా, ముఖ్యంగా రాపూరు మండల ప్రజలకు పెద్ద దిక్కుగా ప్రతి ఒక్కరిని పేరు పేరున అభిమానంగా పిలిచే ఉదార స్వభావి, నిస్వార్థ రాజకీయ నాయకులు, కులమత భేదం లేకుండా అందరితో కలుపు గోలుగా అందరి వాడుగా మహోన్నతమైన వ్యక్తి అయిన చెన్ను బాలకృష్ణారెడ్డి ఇకలేరనుకోవడం అందరి లో ఎంతో బాధాకరంగా వున్న దని, సోమవారం ఉదయం 7గంటలకు బెంగుళూరులోని తమ నివాసంలో గుండె పోటు తో చని పోయారు. బెంగుళూరు నుండి రాపూరు మండలం లోని తమ స్వగ్రామమైన సంక్రాంతి పల్లికి తీసుకుని రావడంతో ప్రముఖులు రాజకీ య పెద్దలు ఆనం రామనారా యణ రెడ్డి, సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, మండల ప్రజలు, ఉ మ్మడి నెల్లూరు జిల్లాలోని ఆత్మీయ, పార్టీల ప్రమేయం లేకుండా రాజకీయ పెద్దలు, పార్టీనాయకులు పవిత్ర ఆత్మకు శాంతి చే కూరాలని ప్రార్థించారు. ఈ సం దర్భంగా బిజేపీ నాయకులు, వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జీ ఎస్ఎస్ఆర్ నాయుడు, మండల నాయ కులతో పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని నివాళు లు అర్పిం చారు. టిడిపి నా యకులు, మండల అధ్యక్షులు దందొలు

వేంకటేశ్వర రెడ్డి, తిరు పతి పార్ల మెంట్ జిల్లా మైనా ర్టీ ఉపాధ్య క్షులు, రాపూరు పట్టణం అధ్యక్షు లు ముక్తార్ పార్టీ నాయకు లతో ఆయన ఆత్మ కు శాంతి కలగాలని నివా ళులు అర్పిం చారు. ఎం ఆర్ పిఎస్ వెంకట గిరి నియోజక వర్గ ఇంచార్జీ గోవిం ద రంగ య్య మా దిగ, ఆయన మాదిగ హృదయాలలో శాశ్వతంగా నిలిచి పోయారని ఇవే మా కన్నీటి నివాళులని తెలిపారు.

వివిధ రాష్ట్రాలకు మెట్రో రైలు మంజూరుకు అనుసరిస్తున్న ప్రమాణాలు ఏమిటి?

రాజ్యసభలో ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: పార్లమెంట్ లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , వివిధ రాష్ట్రాలకు మెట్రో రైలు మంజూరు కోసం అనుసరిస్తున్న ప్రమాణాల వివరాలు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని 13వ షెడ్యూల్‌లోని 12వ పారా ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో, ప్రభుత్వం విధిగా మెట్రో రైలు సౌకర్యం ఏర్పాటుకు ఆదేశిస్తుందా ? అలా అయితే, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 12వ పారాకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను తెలపాలని సోమవారం పార్లమెంటులో ప్రశ్నించారు. అందుకు గాను స్పందించిన కేంద్రమంత్రి కౌషల్ కిషోర్ మెట్రో రైల్ పాలసీ, 2017 ప్రకారం, మెట్రో రైలు ప్రాజెక్టులను ప్రారంభించే బాధ్యత, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పాలిత ప్రాంతం కు సంబంధించిన విషయం అని, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదిం చి నపుడు, ప్రతిపాదన సాధ్యత వనరుల లభ్యత ఆధారంగా, నగరాలు లేదా పట్టణ సమ్మేళనాలలో ఇటువంటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుం దన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని 13వ షెడ్యూల్‌లోని పారా 12 ప్రకారం, విశాఖపట్నం విజయవాడ- గుంటూరు- తెనాలి మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మెట్రో రైలు సౌకర్యం సాధ్యాసాధ్యాలను భారత ప్రభుత్వం పరిశీలిస్తుంది. విజయవాడ విశాఖపట్నం లకు మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సమర్పించింది. అయితే, మెట్రో రైల్ పాలసీ, 2017 ప్రకారం ప్రతి పాదనలను తిరిగి సమర్పించాలని భారత ప్రభుత్వం వారిని అభ్యర్థించింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనను సమర్పించలేదు. అయితే, 2018

సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ కింద లైట్ రైల్ ప్రాజెక్ట్‌ను నిర్మించాలను కుంటున్నట్లు తెలిపారు. కొరియా నుండి బాహ్య ఆర్థిక సహాయం కోసం భారత ప్రభుత్వం మద్దతును అభ్యర్థించారు. ప్రతిపాదనను భారత ప్రభుత్వం సమర్పించింది. కొరియన్ ఎగ్జిమ్ బ్యాంక్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే, కొరియన్ కొరియన్ ఎగ్జిమ్ బ్యాంక్ ఈ ప్రాజెక్ట్‌కు నిధులు సమకూర్చడంలో అశక్తత, అస మర్థతను చూపింది. దీని ప్రకారం, ఏప్రిల్, 2019లో కొరియన్ ఎగ్జిమ్ బ్యాంక్ తిరస్కరణ గురించి ఆంధ్రప్రదేశ్‌కి తెలిపారు. విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు ప్రతిపాదనను రుణ సహాయం కోసం, ద్వైపాక్షిక, బహుపాక్షిక ఏజెన్సీలకు వేరే వారికి ఇవ్వవచ్చని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. అయితే, ఇప్పటి వరకు విశాఖపట్నం లైట్ మెట్రో రైల్ కోసం ఇతర ద్వైపాక్షిక, బహుపాక్షిక ఏజెన్సీ నుండి ఆర్థిక సహాయం కోరటం గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనను సమర్పించలేదని తెలిపారు.

ప్రపంచ రంగస్థల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కళ కళ కోసం కాదు సమాజ శ్రేయస్సు కోసమేనని శ్రీరామ రాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు బి.వి.నగర్ లోని ట్రస్టు కార్యాలయం నందు ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నెల్లూరుకు చెందిన రంగస్థల కళాకారులు వల్లకవి వెంకట సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ట్రస్టు సెక్రెటరీ కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ వల్లకవి సుబ్బారావు గత 60 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో వెయ్యికి పైగా ప్రదర్శన లు చేసి ఎన్నో అవార్డులు పొందారు. అటువంటి గొప్ప సీనియర్ కళాకారులను మా ట్రస్టుద్వారా సత్కరించుకోవడం ఎంతో అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అల్లూరి రాజేష్ రాజు, మాచిరాజు రమేష్ రాజు, రఘు, నవీన్ పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నారా లోకేష్ తో మర్యాదపూర్వక భేటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అనంతపురం జిల్లా లో జరుగుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో టిడిపి జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఇటీవల పార్టీలో చేరిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పుట్టపర్తిలో నారా లోకేష్ తో సోమవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సుమారు 45 నిమిషాల పాటు ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించారు. నారా లోకేష్ పాదయాత్రలో గిరిధర్ రెడ్డి కాసేపు కలిసి నడిచారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ టిడిపి తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. నెల్లూరు జిల్లాలో తెలుగుదేశంలో మరింత బలోపేతం చేయాలని నారా లోకేష్ గిరిధర్ రెడ్డికి సూచించారు. నెల్లూరు రూరల్ కు సంబంధించిన రాజకీయాలపై నారా లోకేష్ ఆరా తీశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజల్లో నిరంతరం మమేకమై బలమైన నాయకులుగా ఉన్నారని ఈసారి టిడిపి జెండాను ఈ ప్రాంతంలో రెపరెపలా డించాలని నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నేత వేమిరెడ్డి పట్టాభిరామరెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, ఒట్టూరు సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

కౌలురైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండ లం పాతబిట్ర గుంటలో శుక్రవారం ఆత్మ హత్య చేసుకున్న కౌలురైతు పరసు రమణ య్య మృతదేహాన్ని సిపిఎం నాయకులు సందర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చనిపోయిన పేదరైతు కు టుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వమే ఆదుకోవాలని అవసరమైతే నిబంధన లు పక్కనపెట్టి సహాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చనిపోయిన రైతు కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందని ఈవిషయమై కలెక్టర్‌ను, ఆర్డీఓని కలిసి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి తుళ్లూరు గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజగోపాల్, గోపసాని రమేష్, తాళ్లూరు మాల్యాద్రి, చల్లా నరహరి, మనోజ్, రత్నకుమార్, ఎంపీటీసీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఏకోపాధ్యాయ స్కూళ్లలో టీచర్ల సంఖ్యను పెంచుతారా?

- పార్లమెంట్లో ప్రశ్నించిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'దేశ వ్యాప్తంగా ఉన్న1.2 లక్షల ఏకోపాధ్యాయ స్కూళ్లలో టీచర్ల సంఖ్యను పెంచుతారా?' అని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సోమవారం పార్లమెంట్లో ప్రశ్నించారు. ఈ స్కూళ్లకు ఆర్థికంగా నిధులు కేటాయించే ప్రతిపాదన ఏమైనా ఉందా? అని కూడా అడిగారు. కేంద్ర విద్యా శాఖ ఉప మంత్రి అన్నపూర్ణాదేవి దీనికి రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ అన్ని రాష్ట్రాలు ఇచ్చిన సమాచారాన్ని సేకరించే ఒక వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. విద్యా అంశం ఉమ్మడి జాబితాలో ఉందని, వీటి నిర్వహణ, పర్యవేక్షణ కేంద్ర, రాష్ట్రాలపై ఉందని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల నుంచి అందిన సమాచారాన్ని బట్టి, ఆయా పాఠశాలలకు నిధులను విడుదల చేస్తామని, ఉపాధ్యాయుల నియామకం అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.

విఆర్ న్యాయ కళాశాల సమస్యలు పరిష్కారం లభించేది ఎప్పుడు?

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లాకి తలమానికమైన వి. ఆర్ న్యాయ కళాశాలకి ఘనమైన చరిత్ర ఉంది. అలాంటి కళాశాలలో అనేకమంది అనేక ప్రాంతాల నుండి న్యాయ విద్యను అభ్యసించడానికి వస్తున్నారు. అయితే ఈ కళాశాలలో అనేక సమస్యలు వెక్కిరిస్తున్నాయి. పరిష్కరించాల్సిన ప్రభుత్వ అధికారులు చూస్తుంటే సమస్యలు పరిష్కారం లభించేది ఎప్పటికీ అనేది విద్యార్థులందరికీ మిలియన్ డాలర్ల ప్రశ్న అని స్పెషల్ ఆఫీసర్ జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ కి విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. 2010 లో రిటైర్డ్ అయిన ఇన్చార్జి ప్రిన్సిపల్ పి.జయ చంద్రబాబు ఇక్కడ నిత్య ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తూ జీతం పెన్షన్ తీసుకుంటూ విద్యార్థుల మధ్య తరచుగా గ్రూపు రాజకీయాలు చేస్తూ విద్యార్థులని ఇబ్బంది పెడుతున్నట్టు విద్యార్థులు జాయింట్ కలెక్టర్ కి తెలిపారు. రిక్రూట్మెంట్ లేకుండా ఇక్కడ సీనియర్ విద్యార్థిగా ఉంటూ ఆర్టిఐలువేసి దారానారాయణ అనే వ్యక్తి ఇక్కడ అడ్డదారిలో ఉద్యోగిగా చేరారు. కళాశాలలో దీక్ష చేస్తూ విద్యార్థుల్ని బెదిరిస్తూ మీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిస్తానని విద్యార్థుల్ని బెదిరిస్తున్నారని తెలిపారు. కళాశాలలో బయట వ్యక్తులకు జీతాలు ఇస్తున్నారని విద్యార్థులు కట్టిన సొమ్ము వృథా చేస్తున్నారని జాయింట్ కలెక్టర్ దగ్గర వాపోయారు. కళాశాలలో మూడు సంవత్సరాల, ఐదు సంవత్సరాలకి ఎల్.ఎల్.బి కి ప్రత్యేకమైన హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ (హెచ్ఓడి)లు నియమించాలని విద్యార్థులు తెలిపారు. సీనియర్ విద్యార్థులకు నూతనంగా సిద్ధపరచిన మూట్ కోర్టు లో మూట్ కోర్టు ను జరిపించడం లేదని విద్యార్థులు జాయింట్ కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాజశేఖర్ రెడ్డి,శ్రీకాంత్, కలాం, చంద్రశేఖర్, రుష్వంత్, సతీష్, నలిశెట్టి రాజశేఖర్, ఉపేంద్ర, శంకర పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ



విశాలాంధ్ర- కలువాయి : మండల కేంద్ర మైన కలువాయి లోని శ్రీ శివసాయి కళాశాల ఆధ్వర్యంలో,స్థానిక బివి ఎన్ఆర్ జడ్పీ హైస్కూలులో 175 మంది పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు,విద్యాసామగ్రిని కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్,కళాశాల అధ్యాపక సిబ్బంది చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు రాబోవు పరీక్షలలో మంచి ఉత్తీర్ణతను సాధించి పై చదువులలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్ జనార్దన్ రెడ్డి, కళాశాల ఏవో పిచ్చిరెడ్డి, అధ్యాపక బృందం, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అందే అర్జీలు పునరావృతం కాకూడదు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా సంతృప్తి కర స్థాయిలో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నెల్లూరు నగరం లోని కలెక్టరేట్ తిక్కన భవన ప్రాంగణంలో కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ మళ్లీ రాకుండా సమస్యను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో పరిష్కరించిన అర్జీలు మరలా వస్తున్నాయని అలా మరల వస్తున్న పరిష్కరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయగలిగినవి చేయాలని లేని పక్షంలో ఎందువలన పరిష్కారం చేయలేక పోతున్నామో స్పష్టంగా వివరించాలన్నారు. కోర్టు కేసులపై అశ్రద్ధ తగదని, సకాలంలో కౌంటర్లు, రిట్ పిటిషన్లు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి. చిరంజీవి, డి ఆర్ డి ఏ, డ్వామా, ఏపీఎంఐపీ, గృహ నిర్మాణసంస్థ పీడీలు కె.వీ. సాంబశివరెడ్డి, వెంకటరావు, శ్రీనివాసులు, వెంకటదాసు, పంచాయతీ రాజ్, జలవనుల శాఖ ఎస్ఈలు అశోక్ కుమార్, కృష్ణమోహన్, డిఇఓ గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. వెంకటసుబ్బయ్య తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ ఠాగూర్ డిటిబీ బాధ్యతల నుంచి తొలగించండి

మహిళా డాక్టర్‌లు, వైద్య సిబ్బంది నిరసన

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక ప్రభుత్వ వైద్యశాలలు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఠాగూర్ కు డిటిఓ బాధ్యతల నుంచి తొలగించాలని సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మహిళా డాక్టర్లు వైద్య సిబ్బంది నిరసన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో ఇదే ఆసుపత్రిలో విధులు నిర్వ హిస్తూ డాక్టర్ ఠాగూర్ ఓ మహిళ వైద్య సిబ్బందితో అసభ్యంగా ప్రవర్తించడంతో అతనిపై సదరు మహిళ ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టరికి టిటిఓ బాధ్యతలు ఎలా ఇస్తారని మహిళ వైద్యులు వైద్య సిబ్బంది అధికారులను ప్రశ్నిస్తున్నారు.. డాక్టర్ ఇక్కడికి బదిలీ పై వచ్చిన వెంటనే జిల్లా కలెక్టరుకు జిల్లా వైద్య అధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదన్నారు. ఇక్కడి నుంచి ఇందుకూరుపేట వైద్యశాలకు డిప్యూటేషన్ పై వెళ్లి కూడా అక్కడ ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణతో ఉన్నాయి..నైట్ డ్యూటీ చేయాలంటే ఈ డాక్టర్ కారణంగా అభద్రత భావం తమలో భయభ్రాంతులకు మానసిక ఒత్తిడికి గురవుతు న్నామన్నారు. తమపై కక్ష సాధించేందుకే మరల డాక్టర్ ఠాగూర్ బదిలీ చేసుకుని ఇదే వైద్యశాలకు వచ్చారన్నారని వైద్య సిబ్బంది వాపోతున్నారు. డాక్టర్ లీలావతిని డిటిఓగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశా రు. ఎమ్మార్పీఎస్ నాయకులు జాషువా నిరసనకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సంరక్షణ కల్పిస్తున్నప్పటికీ డాక్టర్ ఠాగూర్ లాంటి వారి కారణంగా మహిళ ఉద్యోగులను అభద్రత భావం నెలకొని ఉందని ఆయన అన్నారు. జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి ఇతని మరో వైద్యశాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సీఐ గిరిబాబు నిరసన చేస్తున్న సిబ్బంది ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధూర డాక్టర్ అనిషా, డాక్టర్ శంషుద్దీన్, వైద్య సిబ్బంది రమాదేవి, ఫార్మసిస్ట్ రాజేశ్వరి, కౌన్సిల్ సువార్త, సతీష్, రవి ,పాల్గొన్నారు.

పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ల కేంద్రం ద్వారా రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘ నాయకులు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని లింగమనేని పల్లెలో రైతులతో కలిసి నిరసన చేశారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకించి ఉదయగిరి నియో జక వర్గంలో పసుపు పంటను పండిస్తారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి ఎకరానికి లక్ష 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఆరు కాలాలు కష్టపడి రైతులు పసుపు పంటను పండిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపు క్వింటాకు కు 6850 కాకుండా 15 వేల రూపాయలు చెల్లించాలని ఆయన అన్నారు. ఉదయగిరిలో పసుపు కొనుగోలు కేంద్రంని ఏర్పాటు రైతుల నుంచి వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెంచు రామిరెడ్డి, సుబ్బరాయుడు, నాగయ్య, కొండా రమణారెడ్డి , ఎంపీటీసీ కాకు విజయ, రైతులు పాల్గొన్నారు.

మే 10 నుండి మల్లికార్జున స్వామి కామాక్షితాయి ఆలయ బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, బ్రహ్మోత్స వాలు మే 10 నుండి ప్రారంభం సందర్భంగా సోమవారం దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన సహాయ కమిష నరు కార్య నిర్వహణాధికారి జె వెంకట సుబ్బయ్య స్తంభప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, పురోహితులు, వేదపండితులు ఆలయ ముఖ మండ పమున ప్రత్యేక పూజలు చేసి స్తంభం ప్రతిష్టింప జేశారు. అనంతరం మే 19 శ్రీవార్ల కల్యాణోత్సవం సందర్భంగా వడ్లు ఒలిచి తలంబ్రాలు చేసే నిమిత్తం ఆలయ మండపం వద్ద వడ్లు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి, వడ్లు ఒలవడం ప్రారంభించారు. బ్రహ్మోత్సవములలో జరుగనున్న శ్రీ వార్ల కల్యాణోత్సవంలో ఉపయోగించుకునేందుకు భక్తులు ఈ ఒడ్లు ఒలిచే కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ అధికారులు కోరారు. భక్తులు సౌకర్యార్థం దేవస్థానం ప్రకార మండపం చుట్టూ దాతలు వల్లూరు రవీంద్ర రెడ్డి దంపతులు సహకారంతో గాల్వాల్యూమ్ రూఫ్ షీట్ తో షెడ్ నిర్మాణం చేయుటకు సోమవారం దేవస్థాన చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు దంప తులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి సభ్యులు తిరువాయి పాటి నంద కుమార్, గుమ్మా రఘురామయ్య, ఆములూరు విమల, ముంగర శివకుమార్, గుంటూరు జోన్ దేవాదాయశాఖ డిప్యూటీ ఇంజనీర్ కె జనార్ధన్ రావు, జిల్లా దేవాదాయశాఖ స్థపతి పి సురేంద్ర, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నగర ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. 2 వ తరగతి విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడు యం భాస్కర్ రావు మాట్లాడుతూ మన శరీరం ఒక యంత్రం లాంటిదని, ఇంధనం లేకపోతే యంత్రం ఎలా పని చేయలేదో అలా మన శరీరం కూడ ఆహారం లేకపోతే పని చేయదన్నారు. మనం తీసుకొనే ఆహారం శరీరం సక్రమంగా పని చేయడానికి అవసరమైన శక్తిని అందిస్తూ 'ఇంధనం' లా పని చేస్తుందన్నారు. అయితే ఆధునిక జీవన శైలి కారణంగా మనం ఏ ఆహారం తీససుకుంటున్నామో నియంత్రణ లేకుండా పోయింది. ఈ క్రమంలో ఆహారం, శరీర తత్వం, శరీర రసాయన క్రియలు, ఆహారం ప్రభావం మన మీద ఎలా పనిచేస్తుందో తెలుసుకోవాలన్నారు. జంక్ ఫుడ్ తీసు కోకుండా ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, విద్యా వాలంటీర్లు వినీత, రాశి విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సహాయ సంఘ మహిళా గ్రూపులకు ఆసరా నగదు చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర -లింగసముద్రం: ఈనెల 28 మధ్యాహ్నాం రెండు గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వయం సహాయక మహిళా గ్రూపులకు అందిస్తున్న ఆర్థిక చేయూతలో భాగంగా మంజూరైన ఆసరా నిధులను కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి పంపిణీ చేయనున్నారని వైసీపీ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి జె ఏ ఎస్ మండల కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో ఏడు104 అంబులెన్స్ లు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు, పేదలకు మెరుగైన వైద్యసేవ లు సకాలంలో అందించడమే లక్ష్యంగా వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చూడుతోందని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లాకు నూతనం గా మంజూరైన ఏడు 104 అంబులెన్స్ లను జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర, నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు 104,108 వాహనాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని, ప్రధానంగా గ్రామీణ ప్రజలకు104,108 సేవలు సకాలంలో అందుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా వైద్యరంగంలో అనేక సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని, గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ లు ఏర్పాటు చేసి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక, కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో వైద్యుల పోస్టులను భర్తీ చేసి, బయోమెట్రిక్ అమలు చేయడంతో వైద్యులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తు న్నారన్నారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన వైద్యశాల అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, జిల్లాలో 104 వాహనాలు 37 సేవలందిస్తుండగా, తాజాగా మరో ఏడు నూతన వాహనాలను జిల్లాకు కేటాయించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జడ్పీ సీఈవో చిరంజీవి, 104,108 అంబులెన్స్ ల జిల్లా మేనేజర్ పవన్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనందోత్సాహాలతో ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ ఆత్మీయ సన్మానసభ

- అడుగడుగునా హారతులతో ఘన స్వాగతం
- ముఖ్య అతిథిగా హాజరైన నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలో ఇప్పటి వరకు రాపూరు స్థానికులు ఎంఎల్‌సిగా చేపట్టిన మొదటి వ్యక్తిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికై మొట్ట మొదటి సారిగా రాపూరు కి విచ్చేసిన మెరిగా మురళీధర్ తన సుదీర్ఘ రాజకీయ పాపకన్ను కుటుంబ సభ్యులైన బాబాయి, అబ్బాయి లైన పాపకన్ను మధుసూధన్ రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, రాష్ట్ర వైసిపి రైతు సంఘం కార్యదర్శి బత్తినపట్టాభి రామి రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. పెట్రోల్ బంక్ నుండి సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు అడుగడుగునా హారతులతో ప్రజలు నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త నేదు రుమల్లి రాంకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ర్యాలీ అనంతరం కళాశాలలో ఏర్పా టు చేసిన ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓర్పు సహనం ప ట్టుదలతో ఉంటే ఏదైనా విజ యం సాధించవచ్చని తన రాజ కీయ గురువు పాపకన్ను రాజశే ఖర్ రెడ్డి అని, జగ న్మోహన్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా పార్టీని ఓపికతో కనిపెట్టుకొని ఉ న్నందుకు తనకు ఈ పదవిని ఇచ్చిన జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానని, రాపూరు ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి అభివృద్ధికి సహకరిస్తానని ఆయన తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచ లకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చైర్మన్, రాపూరు మండల వ్యవసాయ మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, రాపూరు మేజర్ పంచాయ తీ సర్పంచ్ భూపతి జయమ్మ, మండల వ్యవ సాయ మార్కెట్ వైస్ చైర్మ న్ గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనా రిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు, రాపూరు మేజర్ పంచాయ తీ 7వ వార్డు సభ్యురాలు, సచి వాలయ కన్వీనర్ సయ్యద్అరీఫా, మాదమా ల పిచ్చిరెడ్డి, గుండు రాఘవయ్య, డాక్టర్ ఖాదర్ బాషా, డాక్టర్లు కందు కూరు బ్రదర్స్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మస్తాన్ బాబు, సూర్య నారయణ రెడ్డి, రామరాజు, యూత్ నాయకుడు దాసరి రమణయ్య, పుట్టాం రెడ్డి కృష్ణా రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, మండల 21 పంచాయతీ గ్రామాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలుపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని పలు గ్రామ పంచా యతీలలో ఇంటి పన్ను వసూలు, ఇతర పన్నుల వసూలు కోసం మండల పంచాయతీ అధికారి డాక్టర్ పి రమణయ్య ఆధ్వర్యంలో ఇంటి పన్ను వసూలు ,ఇతర పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా కోదండ రామాపురం లో పెనుబల్లి ఉపేంద్ర ఇంటి యజమాని వద్ద 2022 -2023 సంవత్సరానికి ఇంటి పన్ను వసూలు చేశారు. ఇంటి పన్ను వసూలు చేయడంలో జిల్లా స్థాయిలో మనుబోలు మండలం ఆరవ స్థానంలో ఉంది. మూడు రోజులు ఆర్థిక సంవత్సరానికి ముగింపు ఉండగా ఈ మూడు రోజులపాటు ఇంటి పన్ను వసూలు పై స్పెషల్ డ్రైవ్ నిర్వహి స్తున్నారు. ఈ వసూలు కార్యక్రమంలో విస్తరణాధికారితోపాటు పంచాయతీ కార్యదర్శి ఆత్మకూరు వెంకటరమణయ్య, మరొక కార్యదర్శి చెంచు ప్రసాద్ ,బిల్లు కలెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు .ఇప్పటివరకు మనుబోలు మండలం 86 శాతం ఇంటి పన్ను వసూలు చేసి జిల్లాలో ఆరవ స్థానాన్ని కొనసాగిస్తోంది. జిల్లా స్థాయిలో మూడో స్థానానికి ఎగబాకుటకు పంచాయతీ అధికారి అయిన డాక్టర్ పుట్టా రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు మూడు రోజులు పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యంలో ప్రవేశం కోసం ఆన్ లైన్ అప్లికేషన్లు జరుగుతున్నాయని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ జి.గోవర్ధిని సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ కోసం దరఖాస్తు చేసుకునేందుకు పాఠశాల వద్ద సంప్రదించాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు హెచ్ టీటీపీ ఎపికెజిబీవీ ఎపిసిఎఫ్ఎస్ఎస్ ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పూర్తి చేసుకో వచ్చునని తెలిపారు. 6వ తరగతిలో40 సీట్లు, 7వ తరగతిలో 3సీట్లు, 9వతరగతి1సీటు, ఇంటర్మీడియట్‌లో 40 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయని కెజీబీవీ విద్యాలయ ప్రిన్సిపాల్ గోవర్ధిని తెలిపారు. మార్చి 27వ తేదీ నుండి ఏప్రిల్ 20 వ తేది వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసే సమ యం లో విద్యార్థి పేరు, కుటుంబ సభ్యుల వివరాలు, కుల, ఆదాయ, స్టడీ, రేషన్ కార్డుతో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ గోవర్ధిని తెలిపారు. ఇతర వివరాలు, సందేహాల నివృత్తికి పాఠశాలలో సంప్రదించాలన్నారు.

సైకిల్స్‌పై పంజాబ్ యువకుల ఇండియా టూర్

- మనుబోలు చేరుకున్న పంజాబ్ యువకులు

విశాలాంధ్ర-మనుబోలు: వివిధ రాష్ట్రాల సంస్కృతులు ఆహారపు అలవాట్లు సంప్రదాయా లు తెలుసుకునేందుకు సైకిల్ టూర్ చేస్తున్నట్లు పంజాబ్ కు చెందిన భూపేందర్ సింగ్ వికాస్ సింగ్ తెలిపారు. కన్యా కుమారి నుండి ఉత్తర భారతదేశానికి సైకిల్ పై వెళుతూ సోమవారం మనబోలుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ యువకులు మీడియాతో మాట్లాడారు. పంజాబ్ జిల్లా లుద్యాన నుండి 2022సెప్టెంబర్ నెలలో సైకిల్ పై టూరుకు బయలుదేరినట్టు చెప్పారు. గుజరాత్ పూణే, ముంబై, గోవా, బెంగళూరు, కన్యాకుమారి చెన్నై మీదుగా 4 వేల కిలోమీటర్లు పూర్తి చేసినట్లు చెప్పారు. రోజుకు 60 నుండి 100 కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ దక్షిణ భారతదేశ యాత్ర పూర్తి చేశామని చెప్పారు . 2024 జనవరి నాటికి ఉత్తర భారతదేశంలోని జమ్మూ కాశ్మీర్ లడక్ కో బార్డర్లో సైకిల్ యాత్ర ముగిస్తామని భూపేందర్ సింగ్ తెలిపారు. వివిధ రాష్ట్రాల ఆహారం రుచి చూస్తున్నట్లు తెలిపారు. సోమవారం మనుబోలు కి రాగానే ఇక్కడ తిరుమల డెయిరీ ఓనర్ సురేష్ పంజాబ్ యువకులకు లస్సి ఇచ్చారు. ఎండల్లో అక్కడక్కడ సేద తీరుతూ, రాత్రివేళ సురక్షితమైన ప్రాంతాలలో బసచేస్తూ పంజాబ్ యువకులు సైకిళ్లపై యాత్ర చేస్తూ వస్తున్నారు. హిందీ రావడంతో భాషాపరమైన ఇబ్బందులు పెద్దగా లేవు. యాత్ర కోసం సిద్ధం చేసుకున్న సైకిల్లో లగేజీ పెట్టుకుని సెల్‌ఫోన్‌లో గూగుల్ మ్యాప్ సహాయం(రూట్ మ్యాప్)తో ప్రయాణిస్తున్నారు. ఉదయం సాయంత్రం పూట తల్లిదండ్రులు మిత్రులతో ఫోన్లో సంభాషిస్తూ తమ సైకిల్ టూరును ఎప్పటికప్పుడు వారికి తెలియ జేస్తున్నారు. ప్రధానమైన జాతీయ రహదారుల్లో అమిత జాగ్రత్తగా వీళ్ళు సైకిల్ తొక్కుతూ తమ గమ్యాన్ని చేరుకునే ప్రయత్నంలో తమ లక్ష్యాన్ని చేరుకునే ఆశయం తో తమ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు మరో 9 నెలలు పట్టనుంది.

నియోజకవర్గ గౌడ్ అధ్యక్షులుగా మాల్యాద్రి గౌడ్

విశాలాంధ్ర-నెల్లూరు: మం డ ల కేంద్రమైన కలిగిరి లో జై గౌడ్ ఉద్యమం మండల గౌడ్ అధ్యక్షులు పంది మాల్యాద్రి గౌడ్ ఏపీఎస్ ఆర్‌టిసి ఆవరణలో ఏర్పాటు చేసిన చలి వేంద్రంను జిల్లా గౌడ్ అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మండల జడ్పీటీసీ పాలూరి మాల్యాద్రి రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల్యాద్రి గౌడ్ ఆయన శక్తి మేర చలి వేంద్రాలు ఏర్పాటు చేచి, ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చుతున్నారు. పారిశుధ్య కార్మికులకు, ఎస్టీలకు, దుస్తులు పంపిణీ చేయటం, స్కూల్ పిల్లలకి బుక్స్, పెన్ లు, బిస్కెట్స్, గౌడ్ విద్యార్థులకు 10వ తరగతి చదువుకున్న నిరుపేదలకు సహాయం చేయటం వంటివి పంపిణీ చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయన సేవలను గుర్తించి జై గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు సూచన మేరకు మాల్యాద్రి గౌడ్ ని ఉదయగిరి నియోజకవర్గం జై గౌడ్ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని ప్రమాణ పత్రం ఆయనకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ్ మిత్రులు, పోలయ్య, మహేష్, చిన్నా, జిలాని, శ్రీనివాస్, నాగభూశనం, శేఖర్, గౌడ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో లిఫ్టులకు మరమ్మతులు..మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గ్రీన్ వైస్స్ డే స్పందన కార్యక్రమంలో భాగంగా సర్వజన ప్రభుత్వ ప్రధాన వైద్యశాల(జిజిహెచ్) లో గత కొన్ని నెలలుగా పనిచేసే 8 లిఫ్టులకు మరమ్మతులు, హాస్పిటల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి వైద్య సహాయ నిమిత్తం పేద ప్రజలు ప్రభుత్వ సర్వజన ప్రధాన వైద్యశాలకు వస్తుంటారని గత కొన్ని నెలలుగా 8 లిఫ్టులు పనిచేయక పోవడంతో పేషెంట్లు వారి సహాయకులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, కనీసం వీల్ చైర్లు కూడా పేషెంట్లకు సరిపడా లేక వారి సహాయకుల సహకారంతో నడిచి వెళ్తున్నారని, ఎమ్మారై, సిటీ స్కాన్ రిపోర్టులు సకాలంలో ఈ వనందువలన వైద్యసేవలకు విఘాతం కలుగుతుందని, ఎంఎన్‌వో, ఎఫ్ఎన్‌వోల సంఖ్య తక్కువగా ఉన్నందువల్ల రోగులకు సేవలు అందడం లేదని, అన్ని రకాల ల్యాబ్ టెస్టులు, మందులను అందుబాటు లోకి తీసుకురావా లని, పారిశుధ్య సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్ బకా యి లను చెల్లించాలని కోరామ న్నారు. ఎమర్జెన్సీకి సంబంధిం చిన సమస్యలు అయి నందున కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరా మన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య ,కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు, శాఖ కార్యదర్శి ఒంగోలు సుధీర్, డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళ కడుపులో 6 కిలోల కణితి

- తొలగించిన మెడికవర్ వైద్యులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కడుపు నొప్పి, ఉబ్బసం సమస్యతో గత మూడు నెలలుగా బాధ పడుతున్న అలివేలమ్మ (42)కు క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహిం చి పూర్తి ఉపశమనాన్ని కల్పించారు నెల్లూరు లోని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు. అలివేలమ్మ ఇటీవల విపరీత మైన కడుపు నొప్పితో బాధపడుతూ మెడికవర్ హాస్పిటల్ కు రాగా సర్జికల్ అంకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అవినాష్ ఆమెను పరీక్షించారు. అనుమానంతో సీటీ స్కాన్ చేయగా గర్భాశయంలో పెద్ద కణిత ఉన్నట్లు గుర్తించారు. ఆ కణిత గర్భాశయాన్ని పూర్తిగ ఆక్ర మించడంతో విపరీతమైన కడుపు నొప్పి వస్తున్నట్లు నిర్ధారించారు. కణితకు క్యాన్సర్ లక్షణాలు కూడా ఉన్నట్లు గుర్తించారు. వెంటనే శస్త్రచికిత్స నిర్వహిం చాలని రోగి కుటుంబ సభ్యులకు తెలపగా వారు అంగీకరించారు. దీంతో ఆమెకు డాక్టర్ అవినాష్ శస్త్ర చికిత్స నిర్వహించి కణితను తొలగించారు. 30× 30 సెంటీమీటర్ల వ్యాసార్థంతో ఉన్న ఆ కణిత 6 కిలోల బరువున్నట్లు డాక్టర్ అవినాష్ తెలిపారు. రోగి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయినట్లు పేర్కొన్నారు. దీనిపై డాక్టర్ అవినాష్ మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ నిర్వహించడం ఆలస్యం అయి ఉంటే చాలా ప్రమాదకరంగా మారేదన్నారు. కణితకు క్యాన్సర్ లక్షణాలు ఉండటంతో ఆపరేషన్ సమయంలో పలు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ఈ ఆపరేషన్ ను రోగి నుండి ఒక్క పైసా కూడా తీసుకోకుండా పూర్తిగా ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చేశామన్నారు. మీడియాతో అలివేలమ్మ మాట్లాడుతూ ఆపరేషన్ తర్వాత పూర్తి ఉపశమనంగా ఉందని, వైద్యులు శస్త్ర చికిత్స గురించి పూర్తిగా వివరించిన తర్వాతే విజయవంతంగా చేశారని సంతోషం వ్యక్తం చేశారు. హాస్పిటల్ సిబ్బందికి, వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల జీవితానికి పదవ తరగతి దశాదిశా నిర్దేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పదోతరగతి విద్యార్థుల జీవితానికి దశా దిశా నిర్దేశిస్తుందని డాక్టర్ కె.చిరంజీవి అన్నారు. సోమవారం బుజబుజ నెల్లూరు, డి.వి.ఎస్.ఎం.జెడ్పి హై స్కూల్లో, పీఎంపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సరస్వతి పూజ, విఘ్నేశ్వరుని పూజ విద్యార్థులలో మనో ధైర్యాన్ని నింపుతుందన్నారు. పదో తరగతి దిక్సూచి లాంటిదని, ఈసమయంలో ఉత్తీర్ణత కాదని, మంచి ర్యాంకు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని ఎందరో ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో మంచి ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. ధనంతో సంబంధం లేకుండా చదువు ద్వారా లింకన్, అబ్దుల్ కలాం, లాల్ బహుదూర్ శాస్త్రి లాంటి మహానుభావులు ఎందరో ప్రపంచ ఖ్యాతిని పొందారని ఆయన అన్నారు. 29,25 డివిజన్ కార్పొరేటర్లు బద్దిపూడి గిరి, షేక్ సత్తార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని పి.ఎం.పి అసోసియేషన్ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్స్ అందజేయడం ఎంతో అభినంద నీయమని కొనియాడారు. విద్యార్థులు తమలోని నైపుణ్యాలను ప్రదర్శించ డానికి ప్రభుత్వ పాఠశాలలు ఎంతగానో ఉపయోగప డతా యన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం మెండుగా ఉంటుందన్నారు. బాగా చదివి మంచి ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా కాకుండా మనం పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలన్నారు, జీవితంలో అందరికంటే ముందుండాలంటే పాఠశాల సమయానికి ముందు పాఠశాల విడిచిన తర్వాత మనం చేసే కృషి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. పరీక్షలు బాగా రాసి అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదించారు, అనంతరం పిఎంపి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.పి గౌరవాధ్యక్షులు అనుమల జయప్రకాష్, పాఠశాల హెచ్ఎం జాకీరా ఖానం, పాఠశాల వ్యవస్థాపకులు దూడల వెంకయ్య, ప్రసాద్ రావు, రూడ్స్ చైర్మన్ షేక్ రసూల్, పి.ఎం.పి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, డివిజన్ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసులు, విశ్రాంత ఆర్టిసి ఉద్యోగి యస్.సాయి, రామకృష్ణ, డిసురేంద్ర, రమేష్, ఉపాధ్యాయులు అచ్యుత, మణి పాల్గొన్నారు.